# శ్రీ వ్యయ నామ సంవత్సర పంచాంగ పీఠిక

శ్రీ కళ్యాణ గుణావహం రిపుహరం దుస్స్వప్న దోషాపహం
గంగాస్నాన విశేష పుణ్య ఫలదం గోదానతుల్యం నృణాం
ఆయుర్వృద్ధిద ముత్తమం శుచికరం సంతాన సంపత్ప్రదం
నానాకర్మ ససాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతాం

ఉగాది నాడు పంచాంగం వినడం వల్ల శుభం కలుగుతుంది. శత్రుభాధ, దుస్వప్న దోషాలు తొలగుతాయి. గంగాస్నాన ఫలితం లభిస్తుంది. గోదానంతో సమానమైన పుణ్యం కలుగుతుంది. ఆయుర్దాయం పెరిగి, సంతాన సౌభాగ్యాలు కలుగుతాయని పై శ్లోకానికి అర్థం. కాబట్టి తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలతో కూడిన పంచాగాన్ని వినడం శుభప్రదంగా గ్రహించాలి.

**ఉగాది**
2006 మార్చి 30 గురువారం రేవతీ నక్షత్రం, ఇంద్రయోగంలో శ్రీ వ్యయనామ సంవత్సరం ప్రారంభం. ఉగాది పర్వదినం. ఇది సంవత్సరాలలో 20వది. కలియుగం ప్రారంభం నుంచి ఇది 5107వ సంవత్సరం. మార్చి 22న శాలివాహన శక సంవత్సరం 1928 ప్రారంభమవుతుంది

**సంవత్సరం ఫలం**
**వ్యయాబ్దే నిఖిలా భూపాః బహువ్యయ పరాయణాః**
**వీర మత్తేభ తురగ రథైర్భూభాతి సర్వదా**
వ్యయనామ సంవత్సరంలో పాలకులంతా అధికంగా ఖర్చులు చేస్తారు. వీరులతో, మదపుటేనుగులతో, రథాలతో భూమండలం నిండిఉంటుందని పై శ్లోకానికి అర్థం. పాలకుల ఖర్చులు అంచనాలు మించుతాయని, సైన్యం కవాతులు, యుద్ధ విన్యాసాలు ఈ సంవత్సరంలో అధికంగా ఉంటాయని గ్రహించాలి.

**శ్రీ వ్యయనామ సంవత్సరంలో నవనాయకుల వివరాలు**
**నవనాయకులుః**
**రాజు** – గురువు
**మంత్రి** – శుక్రుడు
**అర్ఘాధిపతి** – గురువు
**సస్యాధిపతి** – రవి
**సేనాధిపతి** – గురువు

**రసాధిపతి** – కుజుడు

**ధాన్యాధిపతి** – శని

**నీరసాధిపతి** – రవి

**మేఘాధిపతి** – గురువు

శుభప్రదుడైన గురువుకు రాజు, సేనాధిపతి, శుభాధిపతి, మేఘాధిపతి, అర్ఘాధిపత్యం లభించాయి. శుక్రుడు మంత్రి అయ్యాడు. సస్యాధిపత్యం, నీరసాధిపత్యం సూర్యునికి లభించాయి. కుజుడు రసాధిపతి కాగా శనికి ధాన్యాధిపత్యం లభించింది. ఉపనాయకత్వాల విషయా నికి వస్తే గురువుకు పశు, యుద్ధ, నరాధిపత్యం, దైవజ్ఞ, మృగ, వ్యాపార, తటాక, స్త్రీ ఆధిపత్యాలు వచ్చాయి. శుక్రునికి అశ్వ, జగర్లగ్నాధిపత్యాలు లభించాయి. చంద్రునికి పురోహిత, గజ, కోశాధిపత్యాలు లభించగా, రవికి దేవ, జంగమ, వ్యవహారాధిపత్యాలు దక్కాయి. కుజునికి వస్త్ర, శనికి వృక్ష ఆధిపత్యాలు లభించాయి. బృహస్పతి రాజైనందున మేధావులకు గుర్తింపు లభిస్తుంది. రాజులు ధర్మవర్తనులై ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తారు. సేనాధిపత్యం కూడా గురువుకే లభించి నందున దేశంలో శాంతిసామరస్యాలు నెలకొంటాయి. సువృష్టి ఉంటుంది. ప్రజల్లో అనురాగ వాత్సల్యాలు పెంపొందుతాయి. యజ్ఞయాగాదులు నిర్వహిస్తారు. శుభగ్రహాలకు ఎక్కువ ఆధిపత్యాలు వచ్చాయి కాబట్టి ఈ సంవత్సరం మొత్తంమీద శుభఫలితాలు కనిపిస్తాయి. నేతలు ధర్మప్రవర్తన కలిగి ఉంటారు. దుర్మార్గులను అరికడతారు. ప్రజా సంక్షేమానికి బాగా ఖర్చు చేస్తారు.

**ఉపనాయకులు**

**రవి** – దేవ, వ్యవహార, పరీక్షక, గ్రామనాయక, ఛత్ర, జంగమాదిత్య ఫలితాలు

**చంద్ర** – పురోహిత, గజ, కోశాధిపత్యాలు

**కుజ** – వస్త్ర, గణక, సర్ప, వర్షాధిపత్యాలు

**గురు** – శుభ, నర, పశు, యుద్ధ, గ్రామపాలక, రత్న, అజ, దైవజ్ఞ, మృగ, వ్యాపార, తటాక, స్త్రీ ఆధిపత్యాలు

**శుక్ర** – అశ్వ, జగర్లగ్న ఆధిపత్యాలు

**శని** – వృక్ష ఆధిపత్యాలు లభించాయి.

**ఫలితం** ః శుభులైన శుక్ర, చంద్ర, గురు గ్రహాలకు ఎక్కువ ఆధిపత్యాలు లభించాయి కాబట్టి వ్యయనామ సంవత్సరం శుభఫలితాల నిస్తుంది.

**పాడిపంటలు – వర్షాలు**

శుభాలనిచ్చే గురువుకు మేఘాధిపత్యం, అర్ఘాధిపత్యాలు లభించిన ఫలితంగా ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. ధనధన్యాలు పుష్కలంగా పండుతాయి. ప్రజలు యజ్ఞయాగాదులు నిర్వహిస్తారు. రోగభయాలు ఉండవు. మంగళ వాయిద్యాలతో సర్వత్రా సంతోషకర వాతావరణం నెలకొంటుంది. ఈ ఏడాది శనికి ధాన్యాధిపత్యం లభించింది. ఫలితంగా తృణధాన్యాలు బాగా పండుతాయి. నల్లని నేలలు మంచి దిగుబడినిస్తాయి. నల్లని ధాన్యాలకు మంచి గిరాకీ ఉంటుంది. క్షితీనికుజునికి రసాధిపత్యం లభించింది. ఫలితంగా నూనె, నెయ్యి, వెండి, బెల్లం, ఉప్పు, రసవస్తువుల ధరలు సరసంగా ఉంటాయి. రవికి నీరసాధిపత్యం లభించింది కాబట్టి రాగి, మంచిగంధం, రత్నాలు, ముత్యాల ధరలు అధికంగా ఉంటాయి.

## ధరలు

జ్యేష్ఠ బహుళ ద్వాదశి కౌలవ కరణం, సుకర్మ యోగం అనగా 22-6-2006 గురువారం ఉ.9.09 గంటలకు రవి ఆర్ద్రా నక్షత్రంలో ప్రవేశిస్తున్నాడు. కాబట్టి పంటలకు నష్టం వాటిల్లుతుంది. గురువారం ఆర్ద్రా ప్రవేశం అయిన ఫలితంగా ధరలు అధికంగా ఉంటాయి. సుకర్మ యోగం, కౌలవ కరణం కాబట్టి వర్షాలు పుష్కలంగా ఉంటాయి. అయితే భరణీ నక్షత్రం ఫలితంగా ప్రజలకు వర్షాల కారణంగా స్వల్ప కష్ట నష్టాలు సంభవం. కర్కాటక లగ్నంలో ఆర్ద్రా ప్రవేశం జరిగిన ఫలితంగా పంటలు సమృద్ధిగా పండుతాయి. చైత్ర మాసంలో ధరలు సరసంగా ఉంటాయి. వైశాఖమాసంలో ధరలు పెరుగుతాయి. జ్యేష్ఠ, ఆషాఢ మాసాల్లో ప్రజలకు కష్టనష్టాలు సంభవిస్తాయి. వర్షాలు తక్కువగా ఉంటాయి. శ్రావణ మాసంలో దుర్భిక్షం, కలహాలకు అవకాశం ఉంది. భాద్రపద మాసంలో ఆహార ధాన్యాల ధరలు పెరుగుతాయి. ఆశ్వయుజంలో రోగపీడలు అధికంగా ఉంటాయి. ఆహార ధాన్యాల కొరత కారణంగా ధరలు పెరుగుతాయి. కార్తీకంలో రోగాలు, మార్గశిరమాసంలో ఆహార పదార్థాల ధరలు పెరుగుతాయి. పుష్య, మాఘ మాసాల్లో ధరల పెరుగుదల, ఫాల్గుణంలో ధరలు అదుపులో ఉంటాయి.

## మకరసంక్రాంతి

వ్యయనామ సంవత్సర పుష్య బహుళ ఏకాదశి, 2007 జనవరి 14 ఆదివారం సాయంత్రం 6.08 గంటలకు నిరయన మకర రాశిలో సూర్య సంక్రమణం జరుగుతుంది. బహుళపక్షంలో సంక్రమణం జరిగింది కాబట్టి ప్రజలు ఆరోగ్యంతో క్షేమంగా ఉంటారు. పశువులు మాత్రం వ్యాధుల బారిన పడతాయి. ఏకాదశి తిథిలో సంక్రమణ ఫలితంగా ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారు. ఆదివారం వల్ల కొంత వరకు దుర్భిక్షం, చోరభయం ఉంటుంది. సాయంత్రం సంక్రమణ ఫలితంగా కొన్ని వర్గాల ప్రజలకు కష్టాలు సంభవం. విశాఖా నక్షత్రంలో, బవ కరణంలో, గండయోగంలో  మిథున లగ్నంలో సంక్రమణం జరిగింది. ఇందు వల్ల ద్విజులకు కష్టనష్టాలు, భయోత్పాతాలు, పురుషులకు ప్రమోదం కలుగుతాయి.

సంక్రాంతి పురుషుని పేరు ఘోరుడు కాబట్టి నిమ్న వర్గాల వారికి కష్టనష్టాలు సంభవం. సంకాంత్రి పురుషుడు అగరుజలం స్నానం కారణంగా సువృష్టి, శ్వేతాంబర ధారణం వల్ల ఆరోగ్యం, కస్తూరీ గంధలేపనం ఫలితంగా స్త్రీలకు కష్టనష్టాలు, పన్నాగ పుష్పం ధరించినందు వల్ల కీర్తికి కళంకం, మాణిక్యాభరణం ధరించినందు వల్ల మణి మాణిక్యాలకు నష్టం, సువర్ణ పాత్రలో ఆహారం తీసుకుంటున్న ఫలితంగా దుర్భిక్షభయం, నారికేళ ఫలం ధరించిన కారణంగా ధరలు పెరుగుతాయి. సంక్రాంతి పురుషుడు సింహవాహనాన్ని అధిరోహించి వస్తున్న కారణంగా భయోత్పాతాలు కలుగుతాయి. భిశుండి ఆయుధం ధరించినందు వల్ల వ్యాధులు, అగ్నిభయం తప్పకపోవచ్చు. తెల్లని గొడుగు ధరించడం ఆరోగ్యం ప్రదం. తూర్పు దిక్కుకు నడుస్తున్న కారణంగా ఆ వైపు దేశాలకు అరిష్టం. సంక్రాంతి పురుషుడు కూర్చొని ఉన్నాడు కాబట్టి మధ్య వృష్టి ఉంటుంది. చిరునవ్వు భంగిమలో ఉన్న ఫలితంగా శుభ ఫలితాలు కలుగుతాయి. సంక్రాంతి పురుషుడు ధరించిన, ఉపయోగించిన పై వస్తువులు, పదార్థాలను సంక్రాంతి నాడు దానం చేస్తే కీడు తొలగి శుభాలు కలుగుతాయి.

## భీమరథీ పుష్కరం

2006 అక్టోబర్ 27 శుక్రవారం కార్తీక శుద్ధ పంచమి మూలా నక్షత్రంలో గురువు వృశ్చిక రాశిలో ప్రవేశిస్తాడు. కాబట్టి భీమరథీ నదికి పుష్కరం వస్తుంది.

**వాస్తు కర్తరీ నిర్ణయం**
శ్రీ వ్యయనామ సంవత్సరం వైశాఖ శుద్ధ సప్తమి గురువారం 4-5-2006 సాయంత్రం 6.42 గంటల నుంచి చిన్న కర్తరీ ప్రారంభం. శ్రీ వ్యయనామ సంవత్సరం వైశాఖ శుద్ధ త్రయోదశి గురువారం 11-5-2006 నాడు సాయంత్రం 4.04 నుంచి నిజకర్తరీ ప్రారంభం. ఇది శ్రీ వ్యయనామ సంవత్సర జ్యేష్ఠ శు. విదియ ఆదివారం 28-5-2006 రాత్రి 11.37తో ముగుస్తుంది

**శుక్రమౌఢ్యమి**
శ్రీ వ్యయనామ సంవత్సరం ఆశ్వయుజ శుద్ధ దశమి సోమవారం 2-10-2006 రాత్రి 9.10కి మొదలౌతుంది. మార్గశిర శు. షష్ఠి ఆదివారం 26-11-2006 రాత్రి 12.42 వరకు ఉంటుంది.
గురుమౌఢ్యమి
శ్రీ వ్యయనామ సంవత్సర కార్తీక బహుళ దశమి బుధవారం 8-11-2006 మొదలౌతుంది. మార్గశిర శుద్ధ ద్వాదశి శనివారం 2-12-2006 రాత్రి 1.01 గంటల వరకు ఉంటుంది.

సూర్యగ్రహణం
2007 మార్చి 19న ఉదయం 6.04 నుంచి 7.32 వరకు సూర్య గ్రహణం

పాక్షిక చంద్రగ్రహణం
శ్రీ వ్యయనామ సంవత్సర శ్రావణ శుద్ధ చతుర్దశి సోమవారం 7-8-06 న పాక్షిక చంద్ర గ్రహణం. ఇది ఆసియా దేశాలన్నింటిలో కనిపిస్తుంది. గ్రహణ కాలం రాత్రి 11.35 గంటల నుంచి 1.08 గంటల వరకు

**సాయన మేష సంక్రమణ ఫలం**
20-3-2006 సోమవారం రాత్రి 11.56 గంటలకు సాయన మేష సంక్రమణం జరిగింది. లగ్నం ధనుస్సు. లగ్నాధిపతి గురువు వక్రగమనంలో ఉన్నాడు. పైగా 12వ స్థానంలో సంచరిస్తున్నాడు. ఫలితంగా ఈ ఏడాది మొత్తం మీద పురోగతి కనిపించినప్పటికీ భయాందోళనలు అధికంగా ఉంటాయి. లగ్నంలో ఉన్న చంద్ర, యములకు పంచమంలో ఉన్న రవితో శుభదృష్టి ఉన్న ఫలితంగా దేశంలో శాంతి భద్రతలు నెలకొంటాయి. మన దేశ ప్రతిష్ఠ ఇనుమడిస్తుంది. ద్వితీయాధి పతి శని నవమస్థానంలో వక్రించి ఉన్నాడు. ద్వితీయాధిపతి శని , అష్టమాధిపతి చంద్రునితో కోణదృష్టిలో ఉన్నాడు. ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. రుణాలు పుష్కలంగా లభిస్తాయి. మూడో స్థానంలో ఉన్న శుక్రునికి, పంచమాధిపతి అయిన కుజునికి శుభదృష్టి కారణంగా ఉద్రిక్తతలు కొనసాగినప్పటికీ ఇరుగుపొరుగు దేశాలతో సఖ్యత నెలకొంటుంది. పాలకులకు కష్టనష్టాలు సంభవిస్తాయి. అయితే శనికి రవి, చంద్రుల శుభదృష్టి కారణంగా అవరోధాలను అధిగమించి ప్రజలను చక్కగా పరిపాలిస్తారు. ఆగస్టు నుంచి ఘర్షణలు, రక్తపాతాలు అధికం. చతుర్థ

స్థానంలో ఇంద్రగ్రహం సంచారం కారణంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఒడిదుడుకులు ఉంటాయి. చంద్ర, కుజులు అశుభ దృష్టి ఫలితంగా స్టాక్ మార్కెట్‌లో ఊహకు అందని పరిస్థితులు నెలకొంటాయి.

**కందాయ ఫలాలు**

| | |
|---|---|
| **అశ్వని** | **7-1-3** |
| **భరణి** | **2-2-1** |
| **కృత్తిక** | **5-0-4** |
| **రోహిణి** | **0-1-2** |
| **మృగశిర** | **3-2-0** |
| **ఆర్ద్ర** | **6-0-3** |
| **పునర్వసు** | **1-1-1** |
| **పుష్యమి** | **4-2-4** |
| **ఆశ్లేష** | **7-0-2** |
| **మఖ** | **2-1-0** |
| **పుబ్బ** | **5-2-3** |
| **ఉత్తర** | **0-0-1** |
| **హస్త** | **3-1-4** |
| **చిత్త** | **6-2-2** |
| **స్వాతి** | **1-0-0** |
| **విశాఖ** | **4-1-3** |
| **అనూరాధ** | **7-2-1** |
| **జ్యేష్ఠ** | **2-0-4** |
| **మూల** | **5-1-2** |
| **పూర్వాషాఢ** | **0-2-0** |
| **ఉత్తరాషాఢ** | **3-0-3** |
| **శ్రవణం** | **6-1-1** |
| **ధనిష్ఠ** | **1-2-4** |
| **శతభిషం** | **4-0-2** |
| **పూర్వాభాద్ర** | **7-1-0** |
| **ఉత్తరాభాద్ర** | **2-2-3** |
| **రేవతి** | **5-0-1** |

## శ్రీ వ్యయ నామ సంవత్సరంలో ఆదాయ వ్యయాలు, రాజపూజ్య అవమానాలు

| రాశి | ఆదాయం | వ్యయం | రాజపూజ్యం | అవమానం(వింశోత్తరి పద్ధతి) |
|---|---|---|---|---|
| మేషం | 14 | 2 | 7 | 1 |
| వృషభం | 8 | 11 | 3 | 1 |
| మిథునం | 14 | 8 | 6 | 1 |
| కర్కాటక | 8 | 5 | 2 | 4 |
| సింహం | 11 | 2 | 5 | 4 |
| కన్య | 14 | 8 | 1 | 7 |
| తుల | 8 | 11 | 4 | 7 |
| వృశ్చికం | 14 | 2 | 7 | 3 |
| ధనుసు | 11 | 8 | 3 | 3 |
| మకరం | 5 | 11 | 6 | 3 |
| కుంభం | 5 | 11 | 2 | 6 |
| మీనం | 11 | 8 | 5 | 6 |

## పుట్టిన నక్షత్రం ప్రకారం
## వ్యయనామ సంవత్సర రాశిఫలితాలు

### మేషం

(అశ్వని, భరణి, కృత్తిక మొదటి పాదాల్లో పుట్టిన వారు)

వ్యయనామ సంవత్సరంలో మేషరాశి వారికి ఈ ఏడాది గురు, శని, రాహు-కేతువుల సంచారం ఆధారంగా ఆర్థిక, వైవాహిక, జన సంబంధాల విషయాల్లో పురోగతి కనిపిస్తుంది. కొత్త వ్యాపారాలు ప్రారంభించే అవకాశం ఉంది. భాగస్వామ్యాలకు అనుకూలం. ప్రేమలు ఫలిస్తాయి. మే నుంచి సెప్టెంబర్ వరకు గురువు వక్రగమనంలో ఉంటాడు కాబట్టి ఆ కాలంలో శత్రువులు అధికమౌతారు. మాతృవర్గీయుల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. దూరప్రయాణాల్లో జాగ్రత్త పాటించాలి. కుటుంబం, ఆస్తి విషయాల్లో చికాకులు తప్పకపోవచ్చు. ఎముకలకు సంబంధించి అనారోగ్యం తలెత్తే అవకాశం ఉంది. సంవత్సరారంభం నుంచి అక్టోబర్ 27 వరకు సప్తమ స్థానంలో శుభప్రదుడైన గురు సంచారం వల్ల శ్రీవారు, శ్రీమతి విషయాలలో పురోగతి కనిపిస్తుంది. స్నేహితులు, బంధువులు, అభిమానులు మీ లక్ష్యసాధనలో సహకరిస్తారు. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. వివాహయత్నాలు ఫలిస్తాయి. జన సంబంధాలు మెరుగుపడతాయి. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. ఉమ్మడి వ్యాపారం లాభిస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. నవంబర్, డిసెంబర్ మాసాల్లో అష్టమ స్థానంలో గురు సంచారం వల్ల విధి నిర్వహణలో ఒత్తిళ్ళు అధికమై ఆరోగ్యం మందగిస్తుంది. రుణదాతల ఒత్తిడి పెరుగుతుంది. అయితే పూర్వానుభవంతో, యుక్తితో నెమ్మదిగా పనులు పూర్తి చేస్తారు. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. పెద్దల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక, ఆరోగ్య సమస్యలు అధికంగా ఉంటాయి. ఆటంకాలు, వివాదాలు బాధిస్తాయి. ప్రత్యర్థుల పట్ల మెలకువగా వుండాలి. ఈ

ఏడాది 4,5 స్థానాల్లో శని సంచారం వల్ల స్థలం, గృహం తదితర స్థిరాస్తుల విషయాల్లో ఆటంకాలు, చిక్కులు, వివాదాలు ఎదుయ్యే అవకాశం ఉంది. స్థల సేకరణ, గృహ నిర్మాణం కోసం డబ్బు సర్దుబాటుకు శ్రమపడాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శ్రమాధిక్యం, లాభాలు నామమాత్రంగా ఉంటాయి. ఇంట్లో ప్రశాంతత లోపిస్తుంది. లక్ష్యసాధనకు, ఆదాయాభివృద్ధికి విశేషంగా ప్రయత్నిస్తారు. అంతరాయాలను, ఆలస్యాలను, వైఫల్యాలను లెక్కచేయకుండా ప్రయత్నాలు కొనసాగించి లక్ష్యాలు సాధిస్తారు. పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వర్తిస్తారు. అక్టోబర్ 12 వరకు రాహువు మీనంలో కేతువు కన్యలో ఆ తరువాత సంవత్సరాంతం వరకు రాహువు కుంభంలో కేతువు సింహంలో సంచారం వల్ల దూర ప్రయాణాలు, పరిశోధనలకు మంచిది. వ్యయంలో రాహువు సంచారం వల్ల అనారోగ్యం సంభవం. వాతం, నరాలకు సంబంధించిన సమస్యలు, పాదాలకు సంబంధించిన అనారోగ్యాలు తలెత్తే అవకాశం ఉంది. అక్టోబర్ ద్వితీయార్థం నుంచి పరిస్థితి మెరుగు పడుతుంది. గురు జపం, గణపతి, దత్తాత్రేయ స్తోత్రం శుభప్రదం.

వృషభం

(కృత్తిక 2,3,4 రోహిణి, మృగశిర 1,2 పాదాల్లో పుట్టిన వారు)

బృహస్పతి, శని, రాహుకేతువుల సంచారం పరిశీ లించిన అనంతరం వృషభరాశి వారికి వ్యయనామ సంవత్సరంలో వృత్తి ఉద్యోగాల్లో వికాసం కనిపిస్తుంది. విద్య, వైజ్ఞానిక విషయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. వ్యాపార రంగంలో అభివృద్ధి కనిపిస్తుంది. వైవాహిక విషయాలకు, జనసంబంధాలకు అనుకూలం. ఆర్థికంగా పరిస్థితి అనుకూలంగా ఉన్నప్పటికీ వ్యయం అధికంగా ఉంటుంది. మే, సెప్టెంబర్ మాసాల మధ్య సోదరీ సోదరుల విషయాల్లో చికాకులు తప్పకపోవచ్చు. పెద్దలతో అణకువగా ఉండాలి. ఈ ఏడాది ప్రత్యర్థులపై ఓ కన్నేసి ఉండండి. స్పర్థలకు దూరంగా ఉండడం మంచిది. సంవత్సరం ఆరంభం నుంచి అక్టోబర్ 27 వరకు ఆరవ స్థానంలో గురు సంచారం ఫలితంగా ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుంది. ఆత్మ విశ్వాసం ధైర్య సాహసాలతో చేసే ప్రయత్నాలు జయప్రదం అవుతాయి. ఆటంకాలను లెక్క చేయకుండా ముందుకు సాగుతారు. ఆదాయం పెరుగుతుంది. అందుకోసం నిరంతరం కృషి చేస్తారు. విలాసాలకు, మంచి పనులకు వెచ్చిస్తారు. పొరుగు రాష్ట్రాలు, విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి. సోదరీ సోదరులతో స్వల్ప అభిప్రాయ భేదాలు వచ్చినా అవి వెంటనే పరిష్కారం అవుతాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో సప్తమ స్థానంలో గురు సంచారం వల్ల ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. వివాహ యత్నాలు ఫలిస్తాయి. జన సంబంధాలు మెరుగుపడతాయి. ప్రత్యర్థులపై విజయం సాధిస్తారు. ఉమ్మడి వ్యాపారం లాభిస్తుంది. కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. మూడు, నాలుగు స్థానాల్లో శని సంచారం వల్ల సోదరీ సోదరులు, బంధుమిత్రులతో కొన్ని వివాదాలు ఏర్పడతాయి. వారి వైఖరి ప్రవర్తన ఆందోళన కలిగిస్తాయి. విద్యా, సారస్వత కార్యక్రమాలకు అధికంగా ఖర్చు చేస్తారు. ఆటంకాలు ఎదురైనప్పటికీ పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేసి విజయం సాధిస్తారు. ప్రత్యర్థులు కల్పించే చిక్కుల నుంచి బయటపడతారు. కార్యభారం వల్ల స్వల్ప అనారోగ్యం కలిగే అవకాశం వుంది. ఇతర రాష్ట్రాలు, విదేశీ ఉద్యోగ, వ్యాపారాలు అనుకూలిస్తాయి. స్థలం, గృహం తదితర స్థిరాస్తుల విషయాల్లో ఆటంకాలు, చిక్కులు, వివాదాలు ఎదురైనప్పటికీ చివరకు ఓరిమితో లక్ష్యాలు సాధిస్తారు. సకాలంలో పనులు పూర్తికాక కొంత అశాంతి కలుగుతుంది. ఇంట్లో ప్రశాంతత లోపిస్తుంది. తల్లి. మాతృవర్గీయులలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. సంవత్సరంలో అధిక భాగం

రాహుకేతువులు 11-5 స్థానాల్లో సంచరిస్తున్నారు. చెడు స్నేహాల వల్ల విద్యా విషయాల్లో ఆటంకాలు తప్పకపోవచ్చు. ప్రేమ వ్యవహారాలు బెడిసికొడతాయి. 11వ స్థానంలో రాహువు సంచారం వల్ల వ్యాపారస్తులకు లాభాలు వచ్చినా అవి చేతికి అందక ఇబ్బంది పడాల్సి వస్తుంది. జన సంబంధాలు, ఆర్థిక లావాదేవీల్లో మోసం జరిగే అవకాశం ఉంది కాబట్టి జాగ్రత్త వహించాలి. అమ్మవారి పూజలు, శనిజపం వల్ల సాంత్వన పొందుతారు.

మిథునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర,పునర్వసు 1, 2, 3 పాదాల్లో పుట్టిన వారు)

మిథున రాశి వారిలో ఈ వ్యయనామ సంవత్సరంలో సృజనాత్మకత వికసిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. స్నేహ సంబంధాలు పెంపొందుతాయి. ఇంట్లో విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. గురువు వక్రగమనంలో ఉండే మే-సెప్టెంబర్ నెలల మధ్య అనారోగ్యం, పనుల్లో ఆలస్యం, ఆర్థిక ఇబ్బందులు, అనవసర వ్యయం ఉంటాయి. వృత్తిలో పెద్దల నుంచి ఒత్తిళ్ళు, అపనిందలు తప్పవు. గృహ విషయాల్లో సామరస్య ధోరణి కొరవడుతుంది. అక్టోబర్ చివరి వారం వరకు పంచమ స్థానంలో గురు సంచారం ఫలితంగా విద్య, వైజ్ఞానిక రంగాలలో విశేష ప్రోత్సాహం లభిస్తుంది. మీ విద్యార్హతలు, నైపుణ్యానికి తగిన సదవకాశాలు లభిస్తాయి. పిల్లల విద్య, వృత్తి, వివాహం, ఆరోగ్య విషయాలలో అభివృద్ధి, శుభ పరిణామాలు కనిపిస్తాయి. సంతాన ప్రాప్తికి అవకాశం ఉంది. సోదరీ సోదరులు, సన్నిహిత బంధువులు సహకరిస్తారు. వారి నుంచి కొన్ని ప్రయోజనాలు పొందుతారు. కృషి రంగంలో అభివృద్ధి సాధిస్తారు. అక్టోబర్ 28 నుంచి సంవత్సరాంతో వరకు ఆరవ స్థానంలో గురు సంచారం ఫలితంగా ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలలో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తుంది. ఆత్మ విశ్వాసం ధైర్య సాహసాలతో చేసే ప్రయత్నాలు జయప్రదం అవుతాయి. ఆటంకాలను లెక్క చేయకుండా ముందుకు సాగుతారు. ఆదాయం పెరుగుతుంది. విలాసాలకు, మంచి పనులకు వెచ్చిస్తారు. పొరుగు రాష్ట్రాలు, విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి. ఈ ఏడాది 2,3 స్థానాల్లో శనిసంచారం జరుగుతుంది. ఫలితంగా ఫలితంగా శుభాశుభ మిశ్రమ ఫలితాలు కనిపిస్తాయి. దీర్ఘకాలిక, క్షేమకరమైన పెట్టుబడులకు ఇది అనుకూల సమయం. భూమి, పొలం, గృహం తదితర ఆస్తుల విక్రయం, కొనుగోలు, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, బొగ్గు, సిమెంట్, ఖనిజాలు, పశు, పక్షుల పెంపకం తదితర వ్యాపారాలు లాభిస్తాయి. అధిక శ్రమతో కానీ ఆర్థిక విషయాల్లో ఫలితాలు సాధించలేరు. రావలసిన మొత్తం సకాలంలో అందక, చెల్లించవలసిన పద్దులు సకాలంలో పరిష్కరించలేక, వ్యాపార మాంద్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆర్థికపరమైన వివాదాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఆస్తి విషయంలో మాతృవర్గీయులతో వివాదాలు రావచ్చు. కర్కాటకంలో శని సంచారం వల్ల సోదరీ సోదరులు, బంధుమిత్రులతో కొన్ని వివాదాలు ఏర్పడతాయి. వారి వైఖరి ప్రవర్తన ఆందోళన కలిగిస్తాయి. విద్యా, సారస్వత కార్యక్రమాలకు అధికంగా ఖర్చు చేస్తారు. ఆటంకాలు ఎదురైనప్పటికీ పట్టుదలతో లక్ష్యసాధనకు కృషిచేసి విజయం సాధిస్తారు. ప్రత్యర్థులు కల్పించే చిక్కుల నుంచి బయటపడతారు. ఇతర రాష్ట్రాలు, విదేశీ ఉద్యోగ, వ్యాపారాలు అనుకూలిస్తాయి. సంవత్సరంలో అధిక భాగం 10-4 స్థానాల్లో రాహుకేతువుల సంచారం ఫలితంగా రియల్ ఎస్టేట్ లావాదేవీలు సంతృప్తికరంగా ఉండవు. స్థిరాస్తుల వ్యవహారాలు వాయిదాలు పడతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త పాటించండి. ఒక్కరే ప్రయాణించడం మంచిది కాదు. వృత్తి పరమైన ఒడిదుడుకులు, పై అధికారుల

ఒత్తిడి ఉంటుంది. శ్రమాధిక్యంతో ఫలితాలు సాధిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. వేంకటేశ్వరస్వామి పూజ, బుధునికి జపం వల్ల సత్ఫలితాలు సాధిస్తారు.

కర్కాటకం
(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష నక్షత్రాల్లో పుట్టిన వారు)
ఈ ఏడాది గురు, శని, రాహుకేతువుల సంచారాన్ని గమనిస్తే కర్కాటక రాశి వారు స్థల సేకరణ, గృహనిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల్లో పురోగతి సాధిస్తారు. విదేశీ వ్యవహారాలు, ఉన్నత విద్యాభ్యాసానికి అనుకూలం. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి. మే – సెప్టెంబర్ మాసాల మధ్య పెద్దల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక విషయాల్లో క్రమశిక్షణ అవసరం. లిటిగేషన్లు, మార్పుల వల్ల అసౌకర్యానికి ఆస్కారం ఉంది. సంవత్సరారంభం నుంచి అక్టోబర్ 27 వరకు నాలుగో స్థానంలో గురు సంచారం వల్ల కుటుంబం విస్తరిస్తుంది. మాతృవర్గీయులు, బంధువుల సహకారం లభిస్తుంది. వారి విషయాల్లో శుభ పరిణామాలు, అభివృద్ధి సంభవం. విలువైన వస్తువులు, ఆభరణాలు, ఫర్నిచర్, స్థిరచరాస్తులు సమకూర్చుకుంటారు, ఇంట్లో వేడుకలు, వివాహాది శుభకార్యాలు జరుగుతాయి. స్థల సేకరణ, గృహ నిర్మాణం, గృహప్రవేశానికి అనుకూలం. ఆదాయం పెరుగుతుంది. విదేశీ వ్యవహారాలు లాభిస్తాయి. విద్య, సారస్వత కార్యక్రమాలలో, వివాదాలలో విజయం సాధిస్తారు. గౌరవ మన్ననలు లభిస్తాయి. చివరి ఐదు నెలల్లో పంచమ స్థానంలో గురు సంచారం జరుగుతుంది. ఫలితంగా విద్య, వైజ్ఞానిక రంగాలలో విశేష ప్రోత్సాహం లభిస్తుంది. మీ విద్యార్హతలు, నైపుణ్యానికి తగిన సదవకాశాలు లభిస్తాయి. పిల్లల విద్య, వృత్తి, వివాహం, ఆరోగ్య విషయాలలో సహకరిస్తారు. వారి నుంచి కొన్ని ప్రయోజనాలు పొందుతారు. కృషి రంగంలో అభివృద్ధి సాధిస్తారు. ఈ ఏడాది మీరు పుట్టిన కర్కాటకం, ఆ తరువాత రాశి అయిన సింహంలో  శని సంచారం ఫలితంగా బాధ్యతాయుతమైన కార్యక్రమాలు చేపడతారు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో బాధ్యతలతోపాటు, ఒత్తిడులు కూడా అధికమై విరామం, ప్రశాంతత లోపిస్తాయి. ఆలస్యాలు, ఆటంకాలు, న్యూనత, వైఫల్యాల వల్ల అసంతృప్తి, అశాంతి వేధిస్తాయి. అతి స్వల్ప ఫలితాలకు అధిక శ్రమ పడాల్సి వస్తుంది. ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తులు చిక్కులు కల్పిస్తారు. స్వయంకృషి, కార్యదీక్ష, ఓరిమి, ఏకాగ్రత, నిదానం పట్టుదలతో అవరోధాలను అధిగమించి లక్ష్యాలు సాధిస్తారు. పెద్దలలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. శిరోవేదన, దంత, కీళ్ల సమస్యలు, దీర్ఘకాలిక రుగ్మతలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. భూమి, గృహం, స్థలం తదితర స్థిరాస్తుల విషయాలు, క్రయవిక్రయాలు లాభిస్తాయి.  శని 2వ స్థానంలో సంచరించే  కాలంలో  దీర్ఘకాలిక, క్షేమకరమైన పెట్టుబడులు లాభిస్తాయి. భూమి, పొలం, గృహం తదితర ఆస్తులవిక్రయం, కొనుగోలు, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, బొగ్గు, సిమెంట్, ఖనిజాలు, పశు, పక్షుల పెంపకం తదితర వ్యాపారాలు లాభిస్తాయి. అధిక శ్రమతో కానీ ఫలితాలు సాధించలేరు. రావలసిన మొత్తం సకాలంలో అందక, చెల్లించవలసిన పద్దులు సకాలంలో పరిష్కరించలేక, వ్యాపార మాంద్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటారు. కుటుంబ సభ్యుల అవసరాలకు, వైద్యానికి ఖర్చులు అధికం అవుతాయి. ఆర్థికపరమైన వివాదాలు ఎదుర్కోవలసి వస్తుంది. ఆస్తి విషయంలో మాతృవర్గీయులతో వివాదాలు రావచ్చు. మార్చి వరకు మినహా మిగిలిన సంవత్సరమంతా 9-3 స్థానాల్లో రాహుకేతువుల సంచారం ఫలితంగా అనుకోని చోటికి బదిలీలు జరిగే అవకాశం ఉంది.

దూరప్రాంతాలకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. తీర్థయాత్రలు చేస్తారు. శైవ క్షేత్రాలు సందర్శిస్తే సత్ఫలితాలు వస్తాయి.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదాల్లో పుట్టిన వారు)

వ్యయనామ సంవత్సరంలో సోదరీ సోదరులు, విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చదువులు, ఆస్తిపంపకాలు, విదేశీ వ్యవహారాలు, పరిశోధనలకు అనుకూలంగా ఉంటుంది. గురువు వక్రగమనంలో ఉన్న మే–సెప్టెంబర్ మాసాల మధ్య ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించండి. ఇచ్చిన డబ్బు తిరిగి రాకపోవచ్చు. వివాదాలకు దూరంగా ఉండండి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. కృష్ణారాధన, రాహు–కేతువుల జపం శుభఫలితాలనిస్తుంది. శుభప్రదుడైన బృహస్పతి అక్టోబర్ నెలాఖరు వరకు మూడవ స్థానంలో సంచరిస్తాడు. ఫలితంగా ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి. సోదరులు, సన్నిహితులతో సద వగాహన ఏర్పడుతుంది. దూర ప్రాంతాలు, విదేశాలలో ఉద్యోగం, వ్యాపారం వల్ల ఆర్థిక పరిస్థితి మెరుగుప డుతుంది. బాకీలు తీర్చగలుగుతారు. విద్య, సారస్వత, రాజకీయ, కళా రంగాలలో రాణిస్తారు. కుటుంబంలో ప్రశాంతత నెలకొంటుంది. శుభ కార్యాలకు, వినోద విలాసాలకు ఖర్చు చేస్తారు. ఆ తరువాత ఐదు నెలలు నాలుగో స్థానంలో గురు సంచారం వల్ల కుటుంబం విస్తరిస్తుంది. మాతృవర్గీయులు, బంధువుల సహకారం లభిస్తుంది. బంధువుల విషయాల్లో శుభ పరిణామాలు, అభివృద్ధి సంభవం. విలువైన వస్తువులు, ఆభర ణాలు, ఫర్నిచర్, స్థిరచరాస్తులు సమకూర్చుకుంటారు. ఇంట్లో వేడుకలు, వివాహాది శుభకార్యాలు జరుగు తాయి. స్థల సేకరణ, గృహ నిర్మాణం, గృహప్రవేశానికి అనుకూలం. ఆదాయం పెరుగుతుంది. విదేశీ వ్యవ హారాలు లాభిస్తాయి. విద్య, సారస్వత కార్యక్రమాలలో, వివాదాలలో విజయం సాధిస్తారు. గౌరవ మన్ననలు లభిస్తాయి. ఈ ఏడాది 12,1 స్థానాల్లో శని సంచారం వల్ల విదేశీ వ్యవహారాలు, పొరుగు రాష్ట్రాలకు సంబంధించి మీరు చేపట్టే పనులకు ఆటంకాలు, అవరోధాలు ఏర్పడతాయి. శ్రమాధిక్యం ఉంటుంది. మంచి మనసుతో మీరు చేపట్టే పనులు సైతం బెడిసికొట్టే ప్రమాదం ఉంది. మీలో బలహీనతల వల్ల అధిక వ్యయం, కష్టనష్టాలు సంభవం. రాజకీయ రంగంలోని వారు అనాలోచిత వైఖరి వల్ల ఇబ్బందులు పడతారు. ఆర్థికపర మైన చిక్కులు, చికాకులు బాధిస్తాయి. న్యాయపరమైన విషయాల్లో ప్రతిబంధకాలు ఎదురౌతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. మానసిక ఆందోళనలు బాధిస్తాయి. తల్లిదండ్రుల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. జనవరి నుంచి స్వయంకృషి, కార్యదీక్ష, ఓరిమి, ఏకాగ్రత, నిదానం పట్టుదలతో అవరోధాలను అధిగమించి, లక్ష్యాలు సాధిస్తారు. పెద్దలలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. శిరోవేదన, దంత, కీళ్ల సమస్యలు, దీర్ఘ కాలిక రుగ్మతలు ఇబ్బంది పెట్టే అవకాశం ఉంది. భూమి, గృహం, స్థలం తదితర స్థిరాస్తుల విషయాలు, క్రయ విక్రయాలు లాభిస్తాయి. ఈ ఏడాది 8–2 స్థానాల్లో రాహుకేతువుల సంచారం ఫలితంగా ఆర్థిక, ఆరోగ్య అంశాల్లో జాగ్రత్త తీసుకోవాల్సి ఉంటుంది. ఆస్తి తగాదాలు తెగవు. కోర్టు కేసులు పరిష్కారం కాకుండా నిలిచిపోతాయి. ఆరోగ్యం దెబ్బతింటుంది. ముఖ్యంగా హృదయ సంబంధమైన వ్యాధులు, రక్త ప్రసరణకు సంబంధించిన వ్యాధులు బాధిస్తాయి.

కన్య

(ఉత్తర 2, 3, 4 ,హస్త, చిత్త 1, 2 పాదాల్లో పుట్టిన వారు)

కన్యా రాశివారు ఈ ఏడాది ఆర్థిక విషయాల్లో పురోగతి సాధిస్తారు. కాంట్రాక్టులు, ఒప్పందాలు, ప్రయాణాలు లాభిస్తాయి. మే నుంచి సెప్టెంబర్ వరకు గురువు వక్రగమనంలో ఉన్న కారణంగా ఆర్థిక విషయాల్లో దూకుడు తగదు. స్పెక్యులేషన్లు లాభించవు. శని ప్రభావం వల్ల ఖర్చు అధికం, రాబడి నెమ్మదిగా ఉంటుంది. వైవాహిక విషయాలు, భాగస్వామ్యాల్లో జాగ్రత్త అవసరం. వాగ్వివాదాలకు దిగకండి. మాట ఇస్తే నెరవేర్చడం కష్టం అవుతుంది. విష్ణు పూజ, గురుజపం శుభప్రదం. సంవత్సరారంభం నుంచి అక్టోబర్ 27 వరకు గురువు రెండో స్థానంలో సంచారం వల్ల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. స్థిర, చరాస్తులు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. అనుబంధాలు బలపడతాయి. కుటుంబం విస్తరిస్తుంది. వృత్తి వ్యాపారాలలో లాభాలకు, ఉద్యోగంలో ప్రమోషన్‌కు అవకాశం ఉంది. దానధర్మాలకు, ఆధ్యాత్మిక విషయాలకు వెచ్చిస్తారు. బోధకులు, శాస్త్రవేత్తలు, వస్త్రాభరణ వ్యాపారులు, రాజకీయ కళా సారస్వత రంగాలలోని వారికి విశేష రీతిలో ఆదాయం పెరుగుతుంది. అక్టోబర్ 28 నుంచి సంవత్సరాంతం వరకు మూడవ స్థానంలో గురు సంచారం జరుగుతుంది. అందువల్ల సోదరులు, సన్నిహితులతో సదవగాహన ఏర్పడుతుంది. దూర ప్రాంతాలు, విదేశాలలో ఉద్యోగం, వ్యాపారం వల్ల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బాకీలు తీర్చగలుగుతారు. విద్య, సారస్వత, రాజకీయ, కళా రంగాలలో రాణిస్తారు. కుటుంబంలో ప్రశాంతత నెలకొంటుంది. శుభ కార్యాలకు, వినోద విలాసాలకు ఖర్చు చేస్తారు. 11,12 స్థానాల్లో శని సంచారం వల్ల ఆదాయంలో గణనీయమైన వృద్ధి కనిపిస్తుంది. సంకల్పించిన పనులు పూర్తవుతాయి. భవిష్యత్తుకు ఉపయోగపడే వస్తువులను సమకూర్చుకుంటారు. సంతానం విషయంలో, విద్య, వ్యాపారం, రాజకీయ విషయాలలో శుభ పరిణామాలు సంభవిస్తాయి. స్వల్ప సమస్యలు ఎదురైనప్పటికీ ఏకాగ్రతతో పనులు పూర్తి చేస్తారు. వివాహాది శుభకార్యాలకు అనుకూలం. విలువైన, నాణ్యమైన వస్తువులు సమకూర్చుకుంటారు. జనవరి నుంచి ద్వాదశ శని సంచారం వల్ల విదేశీ వ్యవహారాలు, పొరుగు రాష్ట్రాలకు సంబంధించి మీరు చేపట్టే పనులకు ఆటంకాలు, అవరోధాలు ఏర్పడతాయి. శ్రమాధిక్యం ఉంటుంది. రాజకీయ రంగంలోని వారు అనాలోచిత వైఖరి వల్ల ఇబ్బందులు పడతారు. ఆర్థికపరమైన చిక్కులు, చికాకులు బాధిస్తాయి. న్యాయపరమైన విషయాల్లో ప్రతిబంధకాలు ఎదురౌతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. మానసిక ఆందోళనలు బాధిస్తాయి. తల్లిదండ్రుల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఈ సంవత్సరంలో అధికభాగం మీరు పుట్టిన రాశిలో కేతువు, సప్తమ స్థానంలో రాహువు సంచారం వల్ల భాగస్వాములతో విభేధాలు తలెత్తే అవకాశం ఉంది. ప్రత్యర్థులు చిక్కులు కల్పిస్తారు. వివాహ సంబంధాల్లో ఒడిదుడుకులు సంభవం. ఆరోగ్యం పట్ల జాగ్రత్త అవసరం.

## తుల

(చిత్త 3, 4 స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాల్లో పుట్టిన వారు)

తులా రాశి వారికి వ్యయనామ సంవత్సరంలో వ్యక్తిగత, ఆర్థిక విషయాల్లో వికాసం కనిపిస్తుంది. ప్రమోషన్లు, బదిలీలకు అవకాశం ఉంది. వ్యాపారంలో లాభాలు, జీతభత్యాలు పెరుగుతాయి. గురువు వక్రించిన మే–సెప్టెంబర్ మాసాల మధ్య ఆర్థిక, ఆరోగ్య విషయాల్లో చిరాకులు ఏర్పడతాయి. ఊహించని చిక్కులు ఏర్పడతాయి. ఆరోగ్యం, ఆహార విషయాల్లో శ్రద్ధ చూపాలి. ఈ ఏడాది అధికభాగం శుభాలనిచ్చే గురుగ్రహం మీ లగ్నంలో సంచరిస్తున్నది. ఫలితంగా విశేష శుభఫలితాలు సాధిస్తారు. గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. ఆత్మ విశ్వాసంతో అనుకున్న పనులు నిరాటంకంగా పూర్తి చేయగలుగుతారు. ఆరోగ్యంగా, ఉత్సాహంగా

ఉంటారు. మీ మాట చెల్లుబాటు అవుతుంది. చక్కని ఆలోచనలు స్ఫురిస్తాయి. నూతన పథకాలకు కార్య రూపం ఇవ్వగలుగుతారు. సంతతి విషయంలో శుభపరిణామాలు సంభవం. విద్య, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల వారికి పురోగతి కనిపిస్తుంది. ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. స్థిర, చరాస్తులు, విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. అనుబంధాలు బలపడతాయి. కుటుంబం విస్తరి స్తుంది. నవంబర్ నుంచి మార్చి వరకు వృత్తి వ్యాపారాలలో లాభాలకు, ఉద్యోగంలో ప్రమోషన్‌కు అవకాశం ఉంది. దానధర్మాలకు, ఆధ్యాత్మిక విషయాలకు వెచ్చిస్తారు. బోధకులు, శాస్త్రవేత్తలు, వస్త్రాభరణ వ్యాపారులు, రాజకీయ కళా సారస్వత రంగాలలోని వారికి విశేష రీతిలో ఆదాయం పెరుగుతుంది.10,11 స్థానాల్లో శని సంచార ఫలితంగా వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో మోయలేని బాధ్యతలను నెత్తికెత్తుకోవాల్సి రావచ్చు. వృత్తి, వ్యాపారాలలో చిరాకులు, ఆటంకాలు, ఇబ్బందులు ఎదురౌతాయి. పై అధికారులు, పలుకుబడి గలవారి నుంచి ఒత్తిళ్ళు అధికమౌతాయి. అవమానాలను భరించాల్సి ఉంటుంది. రాజకీయ నాయకులకు చిక్కులేర్పడ తాయి. పితృవర్గీయులలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. గృహ నిర్మాణం, స్థిర చరాస్తుల సేకరణ, దీర్ఘకాలిక పెట్టుబడి యత్నాలు ఫలిస్తాయి. జనవరి నుంచి సంవత్సరాంతం వరకు ఏకాదశ స్థానంలో శని సంచారం వల్ల ఆదాయంలో గణనీయమైన వృద్ధి కనిపిస్తుంది. సంకల్పించిన పనులు పూర్తవుతాయి. భవిష్య త్తుకు ఉపయోగపడే వస్తువులను సమకూర్చుకుంటారు. సంతానం విషయంలో, విద్య, వ్యాపారం, రాజకీయ విషయాలలో శుభ పరిణామాలు సంభవిస్తాయి. ఈ ఏడాది 6లో రాహువు, 12వ స్థానంలో కేతు సంచారం ఫలితంగా ఆరోగ్య విషయాల్లో, ప్రయాణాల్లో ఇబ్బందులు ఎదురౌతాయి. ముఖ్యంగా దూరప్రయాణాల్లో జాగ్రత్త పాటించండి. తీర్థయాత్రలు చేస్తారు. ఆంజనేయ స్వామి ఆరాధన శుభప్రదం.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ నక్షత్రాల్లో పుట్టిన వారు)

ఈ ఏడాది గురు, శని, రాహుకేతువుల సంచారం ఫలితంగా వృశ్చిక రాశి వారికి ప్రమోషన్లు, వేతనం పెరుగుదలకు అవకాశం ఉంది. విదేశీ గమనం, ఉన్నత విద్యాభ్యాస ప్రయత్నాలు ఫలిస్తాయి. సంతానం విషయంలో పురోభివృద్ధి. గురువు వక్రగమనంలో ఉన్న మే- సెప్టెంబర్ మాసాల మధ్య ఆరోగ్య విషయంలో జాగ్రత్త. ఒంటరి ప్రయాణాలు తగవు. ఉద్యోగ, వ్యాపారాల్లో పెద్దల నుంచి చికాకులు ఎదురయ్యే అవకాశం ఉంది. బృహస్పతి జపం, వినాయకుడు, దత్తాత్రేయ పూజలు ఫలితం ఇస్తాయి. సంవత్సరారంభం నుంచి అక్టోబర్ 27వ తేదీ వరకు 12వ స్థానంలో గురు సంచారం ఫలితంగా పర రాష్ట్రాలు, విదేశీ గమనానికి, విదేశా లలో చదువులకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తుల మూలంగా ఆదాయం లభిస్తుంది. వారసత్వం వల్ల కొంత లాభం చేకూరుతుంది. గత అనుభవాలు మీ లక్ష్యసాధనలో తోడ్పడతాయి. పుణ్యకార్యాలు, తీర్థయా త్రలకు, పరోపకారాలకు వెచ్చిస్తారు. ఆధ్యాత్మిక దృక్పథం అలవడుతుంది. నవంబర్ నుంచి ఏడాది చివరి దాకా మీరు పుట్టిన రాశిలో గురువు సంచారం వల్ల విశేష శుభఫలితాలు సాధిస్తారు. గౌరవ ప్రతిష్ఠలు పెరుగు తాయి. ఆత్మవిశ్వాసంతో అనుకున్న పనులు నిరాటంకంగా పూర్తిచేయగలుగుతారు. ఆరోగ్యంగా, ఉత్సా హంగా ఉంటారు. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. నూతన పథకాలకు కార్యరూపం ఇవ్వగలుగుతారు. సంతతి విషయంలో శుభపరిణామాలు సంభవం. విద్య, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, రాజకీయ రంగాల వారికి పురోగతి కనిపిస్తుంది. 9,10 స్థానాల్లో శని సంచారం వల్ల ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలలో తరచు నిరు త్సాహానికి గురౌతారు. ఆలస్యాలు, ఆటంకాలు ఎదురౌతాయి. స్వల్ప ఫలితాలు సాధించేందుకు సైతం అధి

కంగా శ్రమపడాల్సి వస్తుంది. లిటిగేషన్లు, చట్టపరమైన సమస్యలు ఎదురౌతాయి. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో మోయలేని బాధ్యతలను నెత్తికెత్తుకోవాల్సి రావచ్చు. వృత్తి, వ్యాపారాలలో చిరాకులు, ఆటంకాలు, ఇబ్బందులు ఎదురౌతాయి. పై అధికారులు, పలుకుబడి గలవారి నుంచి ఒత్తిళ్ళు అధికమౌతాయి. అవమానాలను భరించాల్సి ఉంటుంది. రాజకీయ నాయకులకు చిక్కులేర్పడతాయి. పితృవర్గీయులలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ఈ ఏడాది అధికభాగం మీ జన్మ రాశి నుంచి 5-11 స్థానాలలో రాహు, కేతువుల సంచారం ఫలితంగా పిల్లల ప్రవర్తన, వారి ఆరోగ్యం, విద్య, వృత్తి, వివాహం తదితర విషయాలు అశాంతి కలిగిస్తాయి. పిల్లలు, ప్రియతముల కోసం ఖర్చులు అధికం అవుతాయి. ఆదాయం మాత్రం సంతృప్తికరంగా వుంటుంది.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదాల్లో పుట్టిన వారు)

ధనూ రాశి వారికి ఈ ఏడాది ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది. విదేశీ వ్యవహారాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంట్లో శుభకార్యాలు జరుగుతాయి. స్నేహ సంబంధాలు, సహచరుల ప్రోత్సాహంతో పురోగతి సాధిస్తారు. గురువు వక్రగమనంలో ఉన్న మే, జూన్, జూలై, ఆగస్టు నెలల్లో ఆరోగ్య విషయాల్లో జాగ్రత్త వహించాలి. బదిలీలు, స్థలమార్పుల వల్ల చికాకులు తలెత్తుతాయి. వైద్యానికి ఖర్చులు అధికమౌతాయి. పెట్టుబడులు, స్పెక్యులేషన్ల విషయాల్లో జాగ్రత్త అవసరం. పద్మావతి పూజ, శని జపం వల్ల ఫలితం ఉంటుంది. శుభాలను చేకూర్చే గురువు సంవత్సరం ప్రారంభం నుంచి అక్టోబర్ 27 వరకు 11వ స్థానంలో సంచారం వల్ల ఆదాయం, ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సంకల్పం సిద్ధిస్తుంది. పిల్లల విషయంలో అభివృద్ధికి, శుభకార్యాలకు అవకాశం ఉంది. వివాహ యత్నాలు ఫలిస్తాయి. ఆధ్యాత్మిక, విద్య, వైజ్ఞానిక, న్యాయ, రాజకీయ రంగాలలో ఉన్నవారికి ప్రోత్సాహం లభిస్తుంది. స్నేహ సంబంధాలు విస్తరిస్తాయి. నవంబర్ నుంచి ఐదు మాసాల పాటు వ్యయ స్థానంలో గురు సంచారం ఫలితంగా పర రాష్ట్రాలు, విదేశీ గమనానికి, విదేశాలలో చదువులకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. స్థిరాస్తుల మూలంగా ఆదాయం లభిస్తుంది. వారసత్వం వల్ల కొంత లాభం చేకూరుతుంది. ఆలస్యాలు, ఆటంకాలు, అనవసరమైన ఖర్చులు తప్పకపోవచ్చు. ఈ సంవత్సరం 8,9 స్థానాల్లో శని సంచార ఫలితంగా ఆర్థిక ఆరోగ్య విషయాలలో ప్రతికూలత కనిపిస్తుంది. సకాలంలో పైకం లభించక ఇబ్బంది పడతారు. రుణదాతల ఒత్తిడి పెరుగుతుంది. పన్నులు, బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల చిక్కులు తప్పకపోవచ్చు. సంతానం విషయంలో, విద్య, వైజ్ఞానిక కార్యక్రమాలలో తరచు ఆటంకాలు ఎదురౌతాయి. తరచు ఆటంకాలు, ఆలస్యాలు, మీ సహనాన్ని పరీక్షిస్తాయి. ఆత్మీయులలో ఒకరి పరిస్థితి కానీ ఆరోగ్యం కానీ ఆందోళన కలిగిస్తుంది. ఒక విషాద సంఘటన జరగవచ్చు. వయోవృద్ధులు, పిల్లల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. కార్యసాధనకోసం అధికంగా శ్రమపడాల్సి ఉంటుంది. గత అనుభవంతో, యుక్తి చాతుర్యాలతో నిదానంగా పనులు సాధిస్తారు. జనవరి నుంచి నవమ స్థానంలో శని సంచారం వల్ల ఉద్యోగ, వృత్తి, వ్యాపారాలలో తరచు నిరుత్సాహానికి గురౌతారు. ఆలస్యాలు, ఆటంకాలు ఎదురౌతాయి. స్వల్ప ఫలితాలు సాధించేందుకు సైతం అధికంగా శ్రమపడాల్సి వస్తుంది. లిటిగేషన్లు, చట్టపరమైన సమస్యలు ఎదురౌతాయి. విరోధులు, ప్రత్యర్థులు సమస్యలు సృష్టిస్తారు. రావలసిన పైకం సకాలంలో అందక ఇబ్బందులు పడతారు. రుణదాతల ఒత్తిడి అధికం అవుతుంది. గిట్టనివారు కొన్ని ఆరోపణలు, అస

త్యాలు ప్రచారం చేస్తారు. మార్చివరకు మినహా ఈ ఏడాది అంతా 4లో రాహువు, 10లో కేతు గ్రహ సంచారం ఫలితంగా భూ, గృహాదుల విషయాల్లో జాగ్రత్త వహించాలి. 10లో కేతు సంచారం ఫలితంగా వృత్తిపరంగా గుర్తింపు, గౌరవాలు లభిస్తాయి. ఆర్థిక విషయాల్లో పురోగతి.

మకరం

(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాల్లో పుట్టిన వారు)

మకర రాశిలో పుట్టిన వారు ఈ ఏడాది వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల్లో పురోగతి సాధిస్తారు. ప్రమోషన్లు, ఉన్నతపదవులకు అవకాశం ఉంది. ఆర్థిక విషయాలపై ఎక్కువగా దృష్టి సారిస్తారు. రాజకీయ, ప్రభుత్వ, సహకార రంగాలకు చెందిన వారు రాణిస్తారు. ప్రచురణలకు అనుకూలం. వైవాహిక జీవితంలో ఒడిదుడుకులు ఏర్పడే అవకాశం ఉంది. ప్రత్యర్థుల పట్ల జాగ్రత్త అవసరం. మే-సెప్టెంబర్ నెలల మధ్య ఆర్థికంగా ఒత్తిళ్ళు ఎదుర్కొంటారు. దూరప్రయాణాలకు అవకాశం ఉంది. సన్నిహితులతో ఎడబాటుకు అవకాశం ఉంది. శుభాలు చేకూర్చే గురువు ఈ ఏడాది అధికభాగం మీ దశమస్థానంలో సంచరిస్తున్నాడు. కాబట్టి వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో పురోగతి కనిపిస్తుంది. కొత్త ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అధికారం, హోదా, గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. పలుకుబడి గలవారు, ఉన్నత పదవులలో వున్న వారు మీ వృత్తి, ఉద్యోగాలలో సహకరిస్తారు. తల్లిదండ్రుల విషయంలో శుభ పరిణామాలు కనిపిస్తాయి. రాజకీయ రంగంలోని వారికి ఉన్నత పదవులు, గౌరవ, కీర్తిప్రతిష్ఠలు లభిస్తాయి. వైజ్ఞానిక, ఆధ్యాత్మిక, న్యాయ, బోధనా రంగాలలోని వారికి, కన్సల్టెంట్లు, రాజకీయ నాయకులు, జ్యుయలరీ వ్యాపారులకు శుభప్రదం. అక్టోబర్ 27 నుంచి మీ లాభస్థానంలో గురు సంచారం వల్ల ఆదాయం, ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సంకల్పం సిద్ధిస్తుంది. పిల్లల విషయంలో అభివృద్ధికి, శుభకార్యాలకు అవకాశం ఉంది. వివాహ యత్నాలు ఫలిస్తాయి. పిల్లలు, ప్రియతముల ప్రవర్తన ఆవేదన కలిగిస్తుంది. కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. ఉమ్మడి వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. వయోవృద్ధులు, పలుకుబడి గల కొందరు వ్యక్తుల స్నేహ పరిచయాలు లాభిస్తాయి. విద్యారంగంలో చిక్కులు ఎదురౌతాయి. కార్యసాధనలో ఆటంకాలు, ఆలస్యాలు ఎదురౌతాయి. ఓరిమితో మాత్రమే లక్ష్యాలు సాధించగలమని గ్రహించండి. ఈ ఏడాది 7,8 స్థానాల్లో శని సంచార ఫలితంగా ఆర్థిక ఆరోగ్య విషయాలలో ప్రతికూలత కనిపిస్తుంది. సకాలంలో పైకం లభించక ఇబ్బంది పడతారు. రుణదాతల ఒత్తిడి పెరుగుతుంది. పన్నులు, బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల చిక్కులు తప్పకపోవచ్చు. సంతానం విషయంలో , విద్య, వైజ్ఞానిక కార్యక్రమాలలో తరచు ఆటంకాలు ఎదురౌతాయి. వయోవృద్ధులు, పిల్లల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలి. కార్యసాధనకోసం అధికంగా శ్రమపడాల్సి ఉంటుంది. గత అనుభవంతో, యుక్తి చాతుర్యాలతో నిదానంగా పనులు సాధిస్తారు. ఈ ఏడాది తృతీయంలో రాహువు, తొమ్మిదో స్థానంలో కేతు గ్రహ సంచారం అనుకోని చోటికి బదిలీలు జరిగే అవకాశం ఉంది. దూరప్రాంతాలకు వెళ్ళే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. తీర్థయాత్రలు చేస్తారు. గణపతి పూజ, శనిజపం శుభప్రదం.

కుంభం

(ధనిష్ఠ 3, 4 శతభిషం,పూర్వాభాద్ర 1, 2, 3 పాదాల్లో పుట్టిన వారు)

ఈ ఏడాది గురు, శని, రాహు, కేతు సంచారం పరిశీలిస్తే కృషికి తగిన ఫలితం లభిస్తుంది. ఉద్యోగాన్వేషణ ఫలిస్తుంది. పై చదువులు, విదేశీ గమనానికి అనుకూలం. కొత్త వ్యాపారానికి, పరిశ్రమల ప్రారంభానికి తగిన సమయం. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. అయితే మే–సెప్టెంబర్ మాసాల మధ్య ప్రత్యర్థుల బెడద అధికం. పై అధికారులు, పెద్దల వైఖరి ఆందోళన కలిగిస్తుంది. ఆర్థిక, ఆరోగ్య విషయాలు ఆందోళన కలిగిస్తాయి. సుబ్రహ్మణ్య స్వామి పూజ, రాహుకేతు జపం మంచిది. ఏడాది ప్రారంభం నుంచి అక్టోబర్ 27 వరకు నవమ స్థానంలో గురు సంచారం వల్ల ఆదాయంలో అభివృద్ధి కనిపిస్తుంది. ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి. వృత్తి ఉద్యోగాలలో శుభపరిణామాలు సంభవం. న్యాయ, ఆధ్యాత్మిక, బోధన, పత్రికలు, రాజకీయ రంగాలలో ఉన్నవారికి ప్రోత్సాహకరం. సంతతికి, విద్యావిషయాలకు, న్యాయ పోరాటాలకు అనుకూలం. ఆరోగ్యం మెరుగుపడుతుంది. అక్టోబర్ చివరి వారం నుంచి వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో చక్కటి పురోగతి కనిపిస్తుంది. కొత్త ఆదాయంకోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. తల్లిదండ్రుల విషయంలో శుభపరిణామాలు కనిపిస్తాయి. రాజకీయ రంగంలోని వారికి ఉన్నత పదవులు, గౌరవ, కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. 6,7 స్థానాల్లో శని సంచారం వల్ల వృత్తి ఉద్యోగాలలో ఒత్తిడులు, నిర్బంధాలకు గురవుతారు. శ్రమాధిక్యం కారణంగా ఆరోగ్యం మందగిస్తుంది. విరోధులు, పోటీదారుల వల్ల కష్టనష్టాలు సంభవం. సోదరీసోదరులు, తల్లి, మాతృవర్గీయులు, బంధువులలో కొందరి పరిస్థితి, ప్రవర్తన, ఆరోగ్యం మీకు మనోక్లేశం కలిగిస్తాయి. భూమి, గృహం తదితర స్థిరాస్తుల విషయంలో కొన్ని చిక్కులేర్పడతాయి. కుటుంబ సభ్యులలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. విలువైన వస్తువులు, ఆస్తులు విక్రయిస్తారు లేదా కుదువ పెట్టాల్సి వస్తుంది. విదేశీ వ్యవహారాలు, దూరప్రాంతాలతో సంబంధాలు కొంతవరకు లాభిస్తాయి. జనవరి నుంచి సంవత్సరాంతం వరకు సప్తమ స్థానంలో శని సంచారం వల్ల భార్యా భర్తలలో ఒకరి ఆరోగ్యం తరచు మందగిస్తుంది. కుటుంబ విషయాలు, స్థిర చరాస్తులు, సంతతి విషయాలలో అభిప్రాయ భేదాలు రావచ్చు. శ్రీవారు, శ్రీమతి మధ్య సమస్యలు తలెత్తుతాయి. వివాహ సంబంధాల విషయంలో జాప్యం జరుగుతుంది. పిల్లలు, ప్రియతముల ప్రవర్తన మనోవేదన కలిగిస్తుంది. ఉమ్మడి వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. వయోవృద్ధులు, పలుకుబడి గల కొందరు వ్యక్తుల స్నేహ పరిచయాలు లాభిస్తాయి. 2వ స్థానంలో రాహువు, 8వ స్థానంలో కేతువు సంచారం ఫలితంగా ఆర్థిక రుణబాధలు అధికంగా ఉంటాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. స్పెక్యులేషన్లలో నష్టం తప్పకపోవచ్చు. మారక స్థానాలు కావడం వల్ల ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపాలి.

## మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాల్లో పుట్టినవారు)
మీనరాశిలో జన్మించిన వారికి వ్యయనామ సంవత్సరంలో ఉన్నత పదవులు లభిస్తాయి. ఆర్థిక విషయాల్లో పురోగతి కనిపిస్తుంది. స్థిర, చరాస్తులు సమకూర్చుకుంటారు. విదేశీ గమన యత్నాలు ఫలిస్తాయి. పిల్లల చదువులు సంతృప్తికరంగా ఉంటాయి. శని సంచారం ఫలితంగా స్నేహ సంబంధాలు బెడిసి కొడతాయి. చదువులకు ఆటంకం కలిగే ప్రమాదం ఉంది. కుటుంబ వ్యవహారాల్లో నెమ్మదిగా వ్యవహరించాలి. ఆర్థికంగా లాభిస్తుంది. మే నుంచి సెప్టెంబర్ వరకు స్పెక్యులేషన్లకు దూరంగా ఉండాలి. దత్తాత్రేయ పూజ, గురు జపం శుభఫలితాలు ఇస్తాయి. ఈ ఏడాది అక్టోబర్ 27 వరకు అష్టమ స్థానంలో గురు సంచారం వల్ల ఆర్థిక, ఆరోగ్య సమస్యలు అధికంగా ఉంటాయి. ఆటంకాలు, వివాదాలు బాధిస్తాయి. ప్రత్యర్థుల పట్ల మెలకువగా ఉండాలి.

విధి నిర్వహణలో ఒత్తిళ్ళు అధికమై ఆరోగ్యం మందగిస్తుంది. రుణదాతల ఒత్తిడి పెరుగుతుంది. అయితే పూర్వానుభవంతో యుక్తితో నెమ్మదిగా పనులు పూర్తి చేస్తారు. విదేశీ లావాదేవీలు లాభిస్తాయి. పెద్దలు లేదా చిన్నారుల ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. సంవత్సరం చివరి రెండు నెలల్లో గురువు నవమ స్థానంలో సంచరిస్తాడు. ఫలితంగా ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతాయి. వృత్తి ఉద్యోగాలలో శుభ పరిణామాలు సంభవం. న్యాయ, ఆధ్యాత్మిక, బోధన, పత్రికలు, రాజకీయ రంగాలలో వున్న వారికి ప్రోత్సాహకరం. సంతతికి, విద్యా విషయాలకు, న్యాయ పోరాటాలకు అనుకూలం. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ధర్మ నిరతి, ఆధ్యాత్మిక చింతన పెరుగుతాయి. 5,6 స్థానాల్లో శనిగ్రహ సంచారం ఫలితంగా పిల్లలు, ప్రియతములు, సోదరీ సోదరుల వల్ల అధిక వ్యయం, మనఃక్లేశం సంభవం. విద్యా సారస్వత రంగాలలో పురోగతికి, లక్ష్యసిద్ధికి ఆటంకాలు ఏర్పడతాయి. కుటుంబంలో సౌఖ్యం లోపిస్తుంది. లక్ష్యసాధనకు, ఆదాయాభివృద్ధికి విశేషంగా ప్రయత్నిస్తారు. అంతరాయాలను, ఆలస్యాలను, వైఫల్యాలను లెక్కచేయకుండా ప్రయత్నాలు కొనసాగించి లక్ష్యాలు సాధిస్తారు. పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వర్తిస్తారు. జనవరి నుంచి ఆరవ స్థానంలో శని సంచారం వల్ల వృత్తి ఉద్యోగాలలో ఒత్తిడులు, ఆటంకాలు ఎదురౌతాయి. శ్రమాధిక్యం కారణంగా ఆరోగ్యం మందగిస్తుంది. సోదరీసోదరులు, తల్లి, మాతృవర్గీయులు, బంధువులలో కొందరి పరిస్థితి, ప్రవర్తన, ఆరోగ్యం మీకు మనోక్లేశం కలిగిస్తాయి. భూమి, గృహం తదితర స్థిరాస్తుల విషయంలో కొన్ని చిక్కులేర్పడతాయి. కుటుంబ సభ్యులలో ఒకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. విదేశీ వ్యవహారాలు, దూర ప్రాంతాలతో సంబంధాలు కొంతవరకు లాభిస్తాయి. ఈ సంవత్సరమంతా రాహుకేతువులు 1-7 స్థానాల్లో సంచరిస్తున్న ఫలితంగా ఆరోగ్యం మందగిస్తుంది. సమస్యలు అధికమై మానసిక ఆరాటం అధికం అవుతుంది. కార్యసాధన కోసం అడ్డదారులు తొక్కాల్సి రావచ్చు. భాగస్వామ్యంలోను, దాంపత్య జీవితంలోను తరచు అభిప్రాయ భేదాలు, వైముఖ్యాలు ఏర్పడతాయి. ప్రత్యర్థుల ప్రభావం అధికంగా వుంటుంది. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం గురించి శ్రద్ధ వహించాలి. విదేశీ వ్యవహారాలు అనుకూలిస్తాయి.

– టి. కుమార్